## అపర భగీరథుడు సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే కాలె యాదయ్య

**షాబాద్, జూన్ 18, ప్రభాతవార్త :** అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల పరిధిలోని అంతారం గ్రామ సమీపంలో గల మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద మంచినీళ్ల పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జలప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ మానసపుత్రిక మిషన్ భగీరథ పథకం దశాబ్దాల నీటిగోసను తీర్చిందని, పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మంచినీటి కష్టాలు తీరాయన్నారు. ప్రజలు తాగునీటి సమస్యతో దశాబ్దాల పాటు ఇబ్బందులు పడుతున్నా ప్రజలకు మిషన్ భగీరథతో సీఎం కేసీఆర్ శాశ్వత పరిష్కారం చూపించారన్నారు. షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ ఎంపీపీలు కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నక్షత్రం, జడ్పీటీసీలు మాలతి,గోవిందమ్మ, ఆర్డీవో వేణుమాధవరావు, తహసీల్దార్లు సైదులుగౌడ్, శ్రీనివాస్, ఎంపీడీవోలు అనురాధ, రాజ్‌కుమార్, వెంకయ్య, మిషన్ భగీరథ డీఈ ఇర్ఫాన్, ఏఈలు శివకుమార్, శారధ, చంద్రమోహన్, గీత, సరస్వతీ, ప్రపుల్‌కుమార్, ఎంపీవో హన్మంత్‌రెడ్డి, ఏపీవో వీరాసింగ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## మిషన్ భగీరథ పథకం తెలంగాణ దాహార్తిని తీర్చింది

**షాద్‌నగర్, జూన్ 18, (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి, పట్టుదల వల్ల ఏర్పాడిన మిషన్ భగీరథ పథకం నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజల దాహార్తిని తీర్చిందని కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రంలో నీటి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల జడ్పీటీసీ తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మిషన్ భగీరథ ద్వార ఎన్నో ఏళ్ల నీటి గోస తీరిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కష్టాలు తెలిసిన మనిషి అని, అన్ని వర్గాల వారికి సరియైన న్యాయం చేస్తున్నారని ఆమె కొనియాడారు. అనంతరం స్థానిక విద్యార్థులతో జల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పచంఇ తలసాని వెంకట్‌రెడ్డి, ఇంఛార్జీ ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, అర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాగమణి, వార్డు సభ్యులు దశరథం, జావీద్, మంచె కృష్ణయ్య, దేవుజా నాయక్, పెంటమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా అక్రమ కట్టడాలు



### టౌన్ ప్లానింగ్ అధికారుల మొద్దు నిద్ర
### మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి

**శంకర్‌పల్లి, జూన్ 18 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన శంకర్‌పల్లి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారు. అక్రమ నిర్మాణాలతో పురపాలక సంఘానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి కొడుతున్నా అధికారుల్లో కనీస స్పందన కరువైంది. తమ కళ్లెదుటే భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే కనీసం నోటీసులు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది. దీంతో అక్రమ నిర్మాణాలకు పాల్పడే అక్రమార్కులు మమ్మల్ని ఆపేదెవరంటూ తెగ రెచ్చిపోతున్నారు. ఆ వార్డు ఈ వార్డు అనే తేడా లేదు, ఆ పార్టీ, ఈ పార్టీ అనే ముచ్చటే లేదు, ఎవరికి వారే అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. హైదరాబాద్‌కు చాలా దగ్గరగా శంకర్‌పల్లి పట్టణం ఉండడంతో భూముల ధరలు పెరగడం, ఇళ్ల నిర్మాణానికి ఎక్కువగా మొగ్గు చూపడంతో చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. ఇక కిరాయికి తీసుకుని ఉండే వారు కూడా ఎక్కువ మందే ఉంటున్నారు. వీరి అవసరానికి అనుగుణంగా నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకపోయినా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. అక్రమ కట్టడాల గురించి వివరాల్లోకి వెళితే హైదరాబాద్ రోడ్డులో, సంగారెడ్డి రోడ్డులో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతి లేని సెల్లార్లు, సెట్ బ్యాక్ వదలకుండా ఆ నిబంధనలకు నీళ్లొదిలి శరవేగంగా నిర్మాణం చేపడతున్నారు. భవనాలను నిర్మించే సమయం లో రోడ్లపై వరకు చొచ్చుకుంటూ వచ్చి మెట్లను నిర్మించడం వల్ల ప్రభుత్వానికి చెందిన రోడ్డు ఆక్రమణకు గురవుతోంది. నూతనంగా శంకర్‌పల్లి నుంచి సంగారెడ్డి వెళ్లే బైపాస్ రోడ్డులో విద్యుత్ లైన్ల కింద చైతన్య స్కూల్ భవన నిర్మాణం అక్రమంగా నిర్మిస్తున్నా అధికారులు ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. విద్యుత్ వైర్ల కింద పాఠశాల నిర్మాణం అంటే విద్యార్థుల జీవితాలతో చలగాటమే అని చూసిన ప్రతి ఒక్కరూ విమర్శిస్తున్నారు. వైర్ల ద్వారా వచ్చే రేడియేషన్ సమస్య ఒకటైతే పొరపాటున ఆ వైర్లు తెగి స్కూల్ భవనంపై పడితే ఏంటి పరిస్థితి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. భవన నిర్మాణానికి ప్లాన్ అనుమతించే సమయంలో వీటన్నింటిని పరిగణనలోకి తీసుకోవాలని, అటువంటిది ఏవిధంగా అనుమతించారని పురపాలక సంఘాన్ని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలా అక్రమ నిర్మాణాలను చూసీ చూడనట్లు వదిలి వేయడం వల్ల తద్వారా వచ్చే పురపాలక సంఘ ఆదాయం గణనీయంగా తగ్గిపోయి, ఆ మొత్తం అంతా దళారులల జేబుల్లోకి పోతోంది. ఒక అంతస్తుకు అనుమతి తీసుకుని రెండు మూడు అంతస్తులు నిర్మించడం, పార్కింగ్‌కు అనుమతి లేకపోయినా పార్కింగ్ ఏర్పాట చేయడం, అగ్నిమాపక శాఖ నిబంధనలు పాటించకుండా ఇల్లు, ప్లాట్లు నిర్మించడం, కొన్ని చోట్ల అయితే ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకుని వాణిజ్య సముదాయం నిర్మించడం వంటి నిబంధనల ఉల్లంఘన యధేచ్ఛగా సాగుతోంది. ఉన్నతాధికారులు విచారణ చేపడితే పెద్ద ఎత్తున పట్టణ అక్రమాలకు అండగా నిలిచే వారి బండారం బట్టబయలవుతుందని ప్రజలు వాపోతున్నారు. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను సహించేది లేదని, ఎంతటివారైనా ఆ అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేయాలని చెబుతుంటే మరి శంకరపల్లి పురపాలక సంఘం పరిధిలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తే ఎవరికి చెప్పాలని పట్టణ వాసులు నిలదీస్తున్నారు. అక్రమ నిర్మాణాల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు అధికారుల వ్యవహార శైలి ఉంటే, ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ భూముల జోలికి వచ్చినా, నిబంధనలకు నీళ్లొదిలి అక్రమ నిర్మాణాలు చేపట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తుంది. ప్రభుత్వం నుంచి ఏ హెచ్చరిక జారీ చేసినా దానిని అక్రమార్కులు లెక్క చేయడం లేదు. పురపాలక సంఘాల్లో అధికారుల తీరు మాత్రం మారకడం లేదు. అధికారులు చూసీ చూడనట్లు వదిలేస్తున్నారంటే వారికి అందాల్సింది అందడం వల్లేనని బహిరంగంగానే ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే అక్రమ నిర్మాణదారులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.



నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న స్కూలు భవనం

**అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదు: కమిషనర్**

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదని మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. అక్రమ కట్టడాలపై ఆయన వివరణ ఇస్తూ అక్రమ కట్టడాలను చేపడితే ఎంతటి వారినైనా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు, వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



సభాస్థలిని పరిశీలిస్తున్న మంత్రి, సీఎస్, తదితరులు

## నేడు తుమ్మలూరుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రాక

**- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సబితాఇంద్రారెడ్డి, సీఎస్ శాంతికుమారి**
**- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు**

**మహేశ్వరం, జూన్ 18, (ప్రభాతవార్త) :** హరితహరంలో భాగంగా సోమవారం మహేశ్వరం నియోజకవర్గం తుమ్మలూరు అర్బన్ ఫారెస్టులో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రానుండటంతో అధికారులు ప్రజాప్రతినిధులు ఏర్పాట్లును చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యక్రమానికి సంబంధించి ఆదివారం విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలు అధికారులతో కలిసి సభ స్థలం, వేదిక, మొక్కలు నాటే ప్రదేశం, పార్కింగ్, తదితర ప్రదేశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం అక్కడే సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి కార్యక్రమాల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యాటనకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. భద్రత ఏర్పాట్లపై పోలీసన అధికారులతో చర్చించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న హరితహరం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నుంచి శ్రీకారం చుట్టడం సంతోషాదయకం అన్నారు. జిల్లా ప్రజల తరుపున ఘనంగా స్వాగతం పలుకనున్నట్లు మంత్రి తెలిపారు. మ్యాక్ ప్రాజెక్టు ఎదురుగా గల హరితవనంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంత్రి వెంట ఎంపీ రంజిత్‌రెడ్డి, కలెక్టర్ హరీష్, అడిషనల్ కలెక్టర్ ప్రతీక్‌జైన్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి



శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, తదితరులు

**మహేశ్వరం, జూన్ 18, (ప్రభాతవార్త) :** తుక్కుగూడ మున్సిపల్ పరిధిలోని 11 వార్డులో సర్ధార్‌నగర్ అభివృద్ధికి బాటలు వేస్తూ రూ.1కోటి 92 లక్షల రూపాయలతో చేపట్టే పలు కార్యక్రమాలకు తెలంగాణరాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదివారం శంకుస్థాపనలు చేశారు. సర్ధార్‌నగర్ నారాయణ కాలనీలో సీసీ రోడ్డు పనులకు, శాలివాహన సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు, ముదిరాజ్ సంఘం కమిటీ హాల్ నిర్మాణం పనులకు, బొడ్రాయి నుంచి బస్టాండ్ వరకు డ్రైనేజీ పనులకు, బొడ్రాయి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సీసీ రోడ్డు పనులకు మంత్రి సబితాఇంద్రారెడ్డి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజల అవసరాలు తెలుసుకొని వాటి పరిషానకరానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. 9 ఏళ్ల కాలంలో తుక్కుగూడ అభివృద్ధిని సమీక్షించి, రానున్న కాలంలో చేయాల్సిన వాటికి ప్రణాళికలు సిద్దం చేయనున్నట్లు పేర్కొన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీలో ఇప్పటి వరకు 50 కోట్లు తాగునీటికి నిధులు మంజూరు చేసినట్లు పనులు కొనసాగుతున్నాయని అన్నారు. రోడ్ల వెడల్పుకు నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కేటీఆర్ కృషితో లైట్ల నిర్మాణానికి 5 కోట్ల 50లక్షలు మంజూరు అయ్యాయన్నారు. సమీకృతా మార్కెట్‌ను కూడా నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఒక వైపు అభివృద్ధి మందుకెళ్తూనే సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాలు ఇచ్చి నేడు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ల పండగ చేసుకుంటున్నాం అన్నారు. 200 రూపాయలు ఉన్న పెన్షన్లను 2వేలకు పెంచి, 3 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ ను 4 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూంలలో స్థానికులకు కూడా కేటాయించన్నుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి స్ఫూర్తి మిషన్ భగీరథ
### మంత్రి సబితారెడ్డి



ముచ్చర్లలో జరిగిన మంచినీళ్ళ పండుగలో పాల్గొన్న మంత్రి సబితారెడ్డి, జెడ్పి చైర్‌పర్సన్ అనితారెడ్డి

**కందుకూరు, జూన్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడానికి యజ్ఞంలా చేపట్టిన మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టి గడప గడపకు నల్లాల ద్వారా నీటిన అందించిన ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల లో బాగంగా అధివారం మండల పరిది లోని ముచ్చర్ల తాగునీరు శుద్ధీకరణ కేంద్రం వద్ద మంచినీళ్ళ పండుగను మిషన్ భగీరథ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాధ్‌రెడ్డితో కలిసి హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి సమైఖ్య రాష్టంలో పాలకుల నిర్వాకం వల్ల తెలంగాణ ప్రజలు గుక్కెడు తాగునీటికోసం కాళిబిందెలతో యుద్ధం చేసే వారని మహిళలు పడరాని పాట్లుపడుతు కాలం వెళ్ళదీసేవారన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తరువాత మనసున్న ముఖ్యమంత్రి ఆడపడచుల నీటి కష్టాలను తీర్చాలనే సంకల్పంతో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇటింటికి నల్లాల ద్వారా తాగునీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టి వారి కష్టాలను తీర్చారని ఈ పథకం నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఇది తెలంగాణ ప్రజలకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా తెలంగాణ రాష్టంలో సుమారు 23,839 గ్రామాలలో 57,01 లక్షల ఇళ్ళకు మున్సిపాలిటీలలో విలీనమైన 649 గ్రామాలకు 121 మున్సిపాలిటీలకు కొండలపైన ఉన్న 136 గ్రామీణ అవాసాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరు అందుతుందన్నారు. అదేవిధంగా రాష్టంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీకేంద్రాల్లో స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా అందిస్తున్న స్వచ్ఛమైన నీటి సరఫరా ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడిందని సీజనల్ వ్యాదులు తగ్గాయని అరోగ్య సమస్యలనుండి తెలంగాణ ప్రజలు దూరంగా ఉన్నారన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని నూతన కాలనీలకు భవిష్యత్తు అవసరాల దృష్ట్యా 210 కోట్ల వ్యయంతో నూతన పైపులైన్లను, రిజర్వాయర్లు, ట్యాంకులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలతో కలిసి రిజర్వాయర్‌లో తాగునీటి శుద్ధికరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ నీరు ఎంత సురక్షితమైనదో ప్రజలకు అర్థమయ్యేలా ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా ఫార్మాసి టీలో భూములు కోల్పోయిన వారికి నివేశనస్థలాల పట్టాలు, కళ్యాణలక్ష్మి, శాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతిపాండు, జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, వైస్ఎంపిపి జి శమంత ప్రభాకర్‌రెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీచైర్మన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డి చంద్రశేఖర్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపి టిసిలు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధికారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నీరే జీవధారం... అదిలేకుంటే జీవనమే ప్రశ్నార్థకం
### షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, జూన్ 18, (ప్రభాతవార్త) :** మనిషి మనుగడకు నీరే జీవధారం... నీరు లేకుంటే జీవనమే ప్రశ్నార్థకం అవుతుందని గుర్తించిన మన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తొలి రోజుల్లోనే మంచి నీటి కష్టాలను తీర్చాలని తన స్వానుభవంతో మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చి నేడు ఇంటింటికి మంచినీరు అందించగలుతున్నారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కొనియాడారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం గ్రామ సమీ పంలో ఉన్న మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రం వద్ద కార్యనిర్వహాణ అధికారి పద్మలత ఆధ్వర్యంలో తెలంగాణ మంచి నీళ్ల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... మంచి నీటి కోసం ఆడపడుచులు పడుతున్న కష్టాలు తెలిసిన మన ముఖ్యమంత్రి కేసీఆర్ అపరభగీరథుని వలె మిషన్ భగీరథ పథకం చేపట్టి నేడు రాష్ట్రం ప్రతి ఇంటికి నల్లా కలెక్షన్లు ఇచ్చి మంచినీటి సమస్యలు తీర్చారని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఈ పథకంగా ద్వార గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ రోజుకు 100 లీటర్లు, మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఒక్కరికి రోజుకు 135 లీటర్లు, మున్సిపల్ కార్పోరేషన్ల పరిధిలోని ప్రతి ఒక్కరికి రోజుకు 150 లీటర్ల సురక్షిత త్రాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ పథకం ద్వార కృష్ణ, గోధావరి నదులు, వాటికి అనుసంధానించిన నరపధాన రిజర్వాయర్ల ద్వార నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మన ముఖ్యమంత్రి మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారని ఆయన కొనియాడారు. ఒకప్పుడు షాద్‌నగర్ ప్రాంతంలో నిత్యం నీటి సమస్య ఉండేదని, నేడు ఆ సమస్య తీరిపోయిందని అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా రూ.433.70 కోట్ల నిధులతో మిషన్ భగీరథ పథకానికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 79,527 ఇండ్లకు నల్లా కనెక్షన్లు, 321 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణంతో కమ్మదనం మిషన్ భగీరథ నీటి శుద్ధ కేంద్రం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నీటిశుద్ధి కేంద్రం కార్యనిర్వహాణ అధికారి పద్మలత, మున్సిపల్ చైర్మన్ నరేందర్, జడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి, ఎంపీపీ ఖాజాఇద్రీస్, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, కౌన్సిలర్లు వెంకట్‌రాంరెడ్డి, ఈశ్వర్‌రాజు, కమ్మదనం సర్పంచి నర్సింహ్మా, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీరు

**మేడ్చల్, జూన్ 18. ప్రభాతవార్త :** దేశానికే ఆదర్శంగా నిలిచే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడంతో పాటు మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీరు అందిస్తున్న ఘనత దేశంలో తెలంగాణకే దక్కిందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో మంచినీటి పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కాలంలో మంచినీటి కోసం కిలోమీటర్ల కొద్ది నడిచి కాళ్లనొప్పులు పెట్టంగా నీళ్లు తెచ్చుకునె గోరమైన సమస్య ఉండేదని, కాని తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక ఆ నీటి కష్టాలు పూర్తిగా పోయాయని తెలిపారు. సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకం చేపట్టి ఇంటింటికి నల్లాల ద్వారా గోదావరి నీటిని అందించి తాగునీటి సమస్యను పూర్తిగా తొలగించారని తెలిపారు. దేశంలోనె ఎక్కడా లేని విదంగా వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న గోదావరి నుండి పైపుల ద్వారా ఇంటింటికి శుద్ధమైన నీరు తీసుకొచ్చిన విదానం తెలంగాణలో తప్ప దేశంలో ఎక్కడా లేదనిఅన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచణతో చేపట్టిన ఈ ప్రక్రియ ఆదర్శవంతగా నిలిచిందన్నారు. అదే విదంగా సీఎం కేసీఆర్ ఓ ఇంజనీర్ అవతారమెత్తి రూపకల్పన చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడు సంవత్సరాల కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మితమై దేశంలోనె దేశంలోనె గొప్ప ప్రాజెక్టుగా నిలించిందని చెప్పారు. ఒకప్పుడు గోదావరి నీటిని నెత్తిన చల్లుకుని దన్యులుగాభావించే వారమని, కాని నేడు ఆ నీటితోనె స్నానం చేస్తున్న మనం ఎంతో అదృష్టవంతులమని అన్నారు. గోదావరి నీటిని శుద్ధి చేసి ఇంటింటికి అందించిన భగీరథ పథకం ఎక్కడా లేదని, కష్టపడి తీసుకొచ్చి అందిస్తున్న నీటిని వృదా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా నీటిని పొదుపుగా, వృథా చేయకుండా వాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, సర్పంచ్ గీతా భాగ్యరెడ్డి, ఎంపిటిసి హేమలత, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి, జిల్లా రైతుబందు అధ్యక్షుడు నందారెడ్డి, నాయకులు రామల్లారెడ్డి, బలరాంరెడ్డి, అశోక్, ముత్యాలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో నిర్వహించిన మంచినీటి పండుగలో ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, తదితరులు

### దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్టు కాళేశ్వరం
### ప్రత్యేక తెలంగాణలో తీరిన నీటి కష్టాలు
### కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

## పైప్‌లైన్ పనులను వేగవంతం పూర్తి చేయాలి


పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ రచనశ్రీ

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**

ధర్నాచౌక్, జూన్ 18, ప్రభాతవార్త: డ్రైనేజి, మంచినీటి పైప్ లైన్ పనులను వేగవంతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశించారు. ఆదివారం కవాడిగూడ డివిజన్‌లోని దోమలగూడ పూల్‌బాగ్‌లో 18 లక్షల వ్యయంతో డ్రైనేజి పనులు, బండ మైసమ్మ నగర్‌లో 7.5 లక్షల వ్యయంతో మంచినీటి పైప్‌లైన్ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ రచనశ్రీతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ముఠా జైసింహ, బీజేపీ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి:** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. ఆదివారం కవాడిగూడలోని మల్లయ్య హోటల్ వద్ద ఓటర్ నమోదు కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ లిస్టులో తమ పేర్లను నమోదు చేసుకుని, రాబోయే ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## జాతీయస్థాయి పోటీలలో సత్తాచాటాలి

**ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు**


విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, జూన్ 18 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు జాతీయస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. జులై 1,2న మహారాష్ట్రలో రూరల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలలో అండర్-14, 17 కేటగిరిలలో ఆడనున్నారు. ఈమేరకు పోటీలలో పాల్గొనున్న విద్యార్థులు ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. జాతీయస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అభిలషించారు. కార్యక్రమంలో డిఎంసి వైస్‌చైర్మన్ పద్మారావు, ఎన్ఎంసి కార్పొరేటర్ బాలాజీనాయక్, నాయకులు మహ్మద్‌రఫీ, హన్మంతరావు, మురళియాదవ్, ట్రైనర్ అతియాసుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పార్టీలో ఉన్న కోవర్టులపై అధిష్టానం దృష్టి సారించాలి

**బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్**



బేగంబజార్, జూన్ 18ప్రభాతవార్త: జాంబాగ్ డివిజన్ పరిధిలోని ఆగాపురా, చార్ కందిల్, బడాగ్రౌండ్, చోటాగ్రౌండ్ పరిసరాల్లో స్థానికులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ అడిగి తెలుసుకున్నారు. ఆదివారం ఆయన డివిజన్‌లో పలు బస్తీలలో పాదయాత్ర చేశారు. స్థానికులు చోటా గ్రౌండ్ గత కొద్ది రోజుల నుంచి మూసి వేసినట్లు విన్నవించారు. వెంటనే స్పందించిన ఈ విషయాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. కచ్చిమోరీ వేశారు. కాని దానికి ఔట్ లేట్ వేయలేదన్నారు. పోలుష్యను వాటర్ వస్తుందని, స్ట్రీట్‌లైట్లు సమస్య ఉందని విన్నవించారు. సంబంధిత అధికారుల చర్చించి సమస్యను పరిష్కారిస్తానన్నారు. 2016లో జాంబాగ్ డివిజన్ తాను సీట్ గెలిస్తే, మంత్రి కెటిఆర్ బ్రతిమలాడుకుని వారు గెలిచినట్లు సీటును తీసుకున్న విషయం ప్రజలందరికి తెలుసునన్నారు. 2018 సంవత్సరంలో మొదట నాంపల్లి నియోజకవర్గం సీటు తనకు కేటాయిస్తే, తనను తప్పించి వేరే వారికి కేటాయించడంలో వారి పాత్ర స్పష్టంగా కనపడిందన్నారు. తాను అంటే భయం కాబట్టి ఇలా వ్యవహారిస్తున్నట్లు ఆనంద్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. బిఆర్ఎస్‌లో పార్టీలో ఉన్న కోవర్టులపై అధిష్టానం దృష్టి సారించాలన్నారు. ఈ పాదయాత్రలో మైనార్టీ నాయకులు సయ్యద్‌సలీముద్దీన్, సయ్యద్ సాదుద్దీన్, సయ్యద్ రహీంముద్దీన్, పరూక్‌బేగ్, అజం, హబీబ్‌ఉద్దీన్ పాల్గొన్నారు.

## హోంమంత్రి వ్యాఖ్యలు దుర్మార్గం

**టి పిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ**

హైదరాబాద్, జూన్ 18 ప్రభాతవార్త: పొట్టి దుస్తులు ధరించిన మహిళలు ఇబ్బందులను సృష్టిస్తారని, దీంతో ప్రజలు శాంతి దూరమవుతారని తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మీడి యా సమావేశంలో చేసిన వ్యాఖ్యాలు దుర్మార్గం అని, తాలిబన్ ఆలోచనలతో మహిళలను కించ పరిస్తే ఊరు కోరని తరమి కొడతారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమా హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుండి విడుదల చేసి ఒక ప్రకటనలో హైదరాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రంలో కొందరు ముస్లీం విద్యార్థినులను తమ బురఖాలను తొలగించాలని సిబ్బంది కోరిన సంఘటనపైమంత్రి మహమూద్‌అలీ మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా చిల్లర బట్టలు ధరించినప్పుడు సమస్యలు ఎదురైతాయని నీచంగా మాట్లాడడం సిగ్గు చేటని డాక్టర్ కోట నీలిమ మండిపడ్డారు. మహిళలు ఎలాంటి దుస్తులు ధరించాలనే దానిపై తెలంగాణ ప్రభుత్వం ఏమైనా నిర్ణయం తీసుకుందా అని ఆమె మహమూద్‌అలీని ప్రశ్నించారు. ప్రతి మహిళకు వారి కోరిక మేరకు దుస్తులు ధరించే హక్కు ఉంటుందని, మహిళలక ఉ దిశానిర్దేశం చేసే హక్కు, మహమూద్ అలీకి లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరి రక్షణకు చర్యలు తీసుకోవాల్సిన హోంమంత్రి మహమూద్‌అలీ అభ్యంతరక వ్యాఖ్యాలు చేస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తే సహించేదిలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ భావజాలాన్ని మరొకరిపై రుద్దే హక్కులేదని ఆమె ధ్వజమెత్తారు. మహిళల వ్యక్తి గత స్వేచ్ఛకు భంగం కలిగించిన హోం మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలను గౌరవించేలా మంత్రులకు ముఖ్యమంత్రి కెసిఆర్ శిక్షణ ఇప్పించాలని డాక్టర్ కోట నీలిమ విజ్ఞప్తి చేశారు.

## ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

అడ్డగుట్ట, జూన్ 18 ప్రభాతవార్త: ప్రేమ విఫలమై ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. ఈస్ట్‌మారేడ్‌పల్లి టీచర్స్ కాలనిలో నివాసముంటున్న ఎస్.రాజు కుమారుడు అజయ్ (26) ఓ ప్రైవేట్ ఉద్యోగి. అతను పనిచేసే సంస్థలోనే ఓ అమ్మాయిని ప్రేమించారు. ప్రేమ విఫలమై తీవ్ర మనస్థాపానికి గురైన అతను శనివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## డబుల్ బెడ్ రూము ఇళ్లు ఎక్కడ

**డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్**


దీక్షలో పాల్గొన్న నందికంటి

అల్వాల్, జూన్ 18 ప్రభాతవార్త: మల్కాజిగిరి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూము ఇళ్ళు పేదలకు ఇస్తారా ఇవ్వారా అనేది పాలకులు స్పష్టం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని కానాజీగూడ చౌరస్తాలో డబుల్ బెడ్‌రూము ఇళ్ళు పార్టీ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టడం జరిగింది. డివిజన్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన నందికంటి మాట్లాడుతూ స్థానికంగా డబుల్ బెడ్ రూము ఇళ్ళు కోసం శంఖుస్థాపన జరిగి తొమ్మిది సంవత్సరాలు కావస్తోందని తెలిపారు. పేదలు ఇంటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నేతలు సంజీవ్ కుమార్, డోలి రమేష్, అశోక్ రెడ్డి, శివకుమార్, శంకర్, వీనస్ మేరి, పద్మ, ఆశారాణి, సుభాషిణి పాల్గొన్నారు.

## కుటుంబ సైనికుడు నాన్న

ధర్నాచౌక్, జూన్ 18, ప్రభాతవార్త: దేశాన్ని రక్షించేందుకు మన దేశ సైనికులు ఎలా కష్టపడతారో, అదే విధంగా తన కుటుంబ రక్షణ కోసం తండ్రి అలా కష్ట పడుతూ ఉంటాడని, అందుకే కుటుంబ సైనికుడు నాన్న అని డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్, యోగా గురు బి.సరోజని రామారావు అన్నారు. ఆదివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఇందిరాపార్కులో ఫాదర్స్ డే సందర్భంగా డాక్టర్ హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, భారతీయ యోగ సంస్థాన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా సాధకులలో పెద్దవారిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి మనల్ని పరిచయం చేసేది తల్లి అయితే ప్రపంచాన్ని మనకు పరిచయం చేసేది తండ్రి అని, అందుకే తండ్రికి అనాది నుండి పూజ్యనీయ స్థానం కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరాపార్కు యోగా జోనల్ ఛీఫ్ బొబ్బిలి రామారావు, అడ్వకేట్ రాజేంద్ర ప్రసాద్, ప్రకాష్, రాజు, నరసింహసింగ్, జి.కృష్ణవేణి, కే.సరస్వతి, యశోద, శ్రీలత, పి.స్వరూపారాణి, డాక్టర్ గీత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు చదువుతో పాటు అన్ని రంగాలలో చురుకుగా పాల్గొనాలి


కార్యక్రమంలో పాల్గొన్న నాప్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, కార్యదర్శి నేహ, పర్వతాలు తదిరులు

చార్మినార్, జూన్ 18 ప్రభాతవార్త : బాలికలు చదువుతో పాటు అన్ని రంగాలలోను చురుకుగా పాల్గొనాలని నాప్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ అన్నారు. దూద్‌బౌలిలోని అశ్రిత్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో బాలికలకు ఆయన నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అశ్రిత ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ వి.పర్వతాలు బాలికలకు ఫాదర్స్‌డే సందర్భంగా నాన్న యొక్క గొప్ప తనాన్ని గురించి వివరించారు. నాప్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, కార్యదర్శి నేహలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాప్ ఫౌండేషన్ కార్యదర్శి నేహ, అనిల్ కుమార్, అశ్రిత హోం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మంచినీళ్ల పండుగ


అధికారలను సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

హైదరాబాద్, జూన్ 18 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కాచిగూడ డివిజన్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంచినీళ్ళ పండగ కార్యక్రమం ఘనంగా జరిగింది. బిఆర్ఎస్ నాయకులు ఎక్కల కన్నా, మాజీ కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిఎం రామకృష్ణ, డిజిఎం సన్యాసిరావు, మేనేజర్ భావన, సిబ్బంది గౌరవ అతిధులుగా పాల్గొన్నారు.

## డిఎంసి కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులుగా చింతకింది సురేష్


సురేష్‌కు నియామక పత్రం అందజేస్తున్న భూపతిరెడ్డి

దుండిగల్, జూన్ 18 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సి విభాగం కాంగ్రెస్ అధ్యక్షులుగా చింతకింది సురేష్ నియమితులైయ్యారు. ఈమేరకు ఆదివారం పార్టీ కార్యాలయంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ పార్టీ కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరి సముచిత స్థానం లభిస్తుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించి అధిష్ఠానంకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో డిఎంసి అధ్యక్షులు మద్దికుంట నవీన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, రాష్ట్ర ఫిషర్‌మెన్ కార్యదర్శి మహేశ్‌ముదిరాజ్, డిఎంసి ప్రధాన కార్యదర్శి దయానంద్, యువజన కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, మాదిరెడినడ, అరుణ్‌రెడ్డి, రవినాయక్, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడ పట్ల ప్రత్యేక శ్రద్ద చూపాలి


ఓపెన్ జీమ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన కార్పొరేటర్ డాక్టర్ సురేఖఓంప్రకాష్‌బిస్వా

గన్‌ఫౌండ్రి, జూన్ 18ప్రభాతవార్త: నేటి యువత విద్యతోపాటు క్రీడ పట్ల ప్రత్యేక శ్రద్ద చూపాలని గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ బిస్వా అన్నారు. డివిజన్ పరిధిలోని వి.పి.జి. గ్రౌండ్స్, ఆదర్శనగర్‌లో సిసి రోడ్డు పనులకు శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో మంచినీటి, మురుగునీటి పైపులైన్ నిర్మాణ పనులు, సిసిరోడ్లు, బిటి రోడ్లు తదితర అభివృద్ధి పనులను చేపట్టడ జరిగిందన్నారు. ప్రజా సమస్య పరిష్కారం కోసం అను నిత్యం పాటు పడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్‌బిస్వా, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాణా ప్రతాప్ విగ్రహం తయారీకి విరాళం


మహారాణా ప్రతాప్ విగ్రహం తయారీ విరాళం అందచేసిన గోషామహాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్(బిలాల్)

గోషామహాల్, జూన్ 18ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమర యోధుడు మహారాణా ప్రతాప్ విగ్రహం తయారీకి గోషామహాల్ నియోజక వర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ బిలాల్ సుమారు 5లక్షల రూపాయలను విరాళంగా అందచేశారు. మహారాణ ప్రతాప్ జాగృతి మంచ్ క్షత్రియ రాజ్‌పూత్ సమాజ్ వినతి మేరకు విరాళం అందచేయడం జరిగిందన్నారు. మహారాణా ప్రతాప్ భారీ విగ్రహాన్ని ప్రముఖ సుందర్ కళాకారుడు నేతృత్వంలో తయారు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీ ఠాకూర్ సురేందర్‌సింగ్, వికాష్‌సింగ్, ప్రవీణ్‌సింగ్, సుజీత్‌సింగ్, సునీల్‌సింగ్, బిఆర్ఎస్ నాయకులు బల్‌దేవ్‌సింగ్, గోపాల్‌సింగ్, తుల్జారాంసింగ్, పప్పు, టంపుశర్మ తదితరులు పాల్గొన్నారు.

## గోశాలల్లో ఆవులకు ఆహారం

అఫ్జల్‌గంజ్, జూన్ 18 ప్రభాతవార్త: అమావాస్యాన్ని పురస్కరించుకుని ఆదివారం గోషామహల్ నియోజకవర్గంలో ఉన్న గోశాలల్లో ఆవులకు భక్తులకు తమకు తొచ్చిన విధంగా ఆహారాన్ని అందచేశారు. పెద్దల అమావాస్యాన్ని పురస్కరించుకుని ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఇమ్లీబన్‌లోని గోశాలల్లో గోవులకు తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త గడ్డివేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ప్రతినిధులు శ్రీనివాస్‌గుప్త, రాజేందర్, నందకిషోర్ అగర్వాల్, మనోజ్‌మొగాలిది, శ్రీనివాస్, అరుణ్‌సింగ్, ఎస్.కె.శర్మ, అశిష్‌రాధాశ్యామ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ కార్మికులుగా గుర్తించి నెలకు రూ.18వేలు వేతనం ఇవ్వాలి

చిక్కడపల్లి, జూన్ 18 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్లలో పనిచేసే పని మనుషులకు గృహ కార్మికులుగా గుర్తించి నెలకు రూ.18వేలు వేతనం ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది, మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు తల్లమల్ల హాసేన్ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం సందర్భంగా జరిగిన సభలో తల్లమల్ల హాసేన్, ప్రముఖ న్యాయవాది తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిల్లే మాట్లాడుతూ ఇండ్లలో పనిచేసే పని మనుషలను ప్రభుత్వం గృహ కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతన చెల్లించే దిశగా చర్యలు తీసుకోవాలని, గృహ యజమానులు, గృహ కార్మికులను తమ సొంత ఇంటి మనుషులుగా భావించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు సుహాసిని, జిల్లా కార్యదర్శి రేణుక, నిర్మల, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆప్ మాత్రమే ఆచరణీయమైన ప్రత్యామ్నాయం

**ధీమా వ్యక్తం చేసిన డాక్టర్ దిడ్డి సుధాకర్**


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ దిడ్డి సుధాకర్

సైఫాబాద్, జూన్ 18 ప్రభాతవార్త: ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం, విద్యుత్ అందిస్తూ అవినీతి రహిత పాలన అందిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పార్టీ అని దేశం మొత్తం విస్తరిస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ చెప్పారు. ఆప్ సభ్యత్వం పొంది రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన 'మిస్ కాల్‌తో సభ్యత్వ నమోదు' వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజలు 8080028080కి మిస్డ్ కాల్ ఇచ్చి పార్టీ క్రియాశీల సభ్యత్వం పొందేందుకు అర్హులన్నారు. ఢిల్లీ ప్రజల జీవితాల్లో ఆ్ చేసిన మార్పును చూసి తెలంగాణ ప్రజలు కూడా ఆసక్తి చూపడం ప్రారంభించారని అపూర్వ స్పందన వస్తున్నదన్నారు. డ్రైవ్‌లో రెండు లక్షల మందిని కొత్త సభ్యులుగా చేర్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, నెల రోజుల పాటు జరిగే సభ్యత్వ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని పట్టణం, గ్రామం సందర్శించి మిస్ కాల్ ఇచ్చిన పౌరులను ంచి సభ్యత్వం తీసుకుంటారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పోటి చేయనున్న తెలంగాణలో బలమైన సంస్థాగత నిర్మాణాన్ని నిర్మించాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని, త్వరలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బాధ్యులను నియమించి బూత్ స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేస్తామని సుధాకర్ తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ నియతృత్వ పోకడలకు ప్రజలు విసిగిపోయారని విద య, వైద్యం, శాంతి భద్రతలు, సామాజిక న్యాయం వంటి రంగాలు క్షణించాయని, నిరుద్యోగం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కోర్ కమిటి సభ్యులు ఎండి మజీద్, డా.పుట్ట పాండురంగయ్య, డా.సోలోమన్‌రాజు, సుభాష్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడారు.

## సిఎం కెసిఆర్ చొరవతో నగరంలో శాశ్వత తాగు నీటి సమస్య పరిష్కారం

**ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**


రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా 'మంచినీళ్ల పండుగ' కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జూన్ 18 ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ చొరవతో నగరంలో శాశ్వతంగా తాగు నీటి సమస్య పరిష్కారం లభించిందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆదివారం అంబర్‌పేటలోని ఎస్ఆర్‌జి ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా 'మంచినీళ్ల పండుగ' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 400 కోట్లతో నిర్మిస్తున్న 212.5 ఎంఎల్‌డి సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను సందర్శించి అధికారులతో మాట్లాడి పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలీకేఫ్ చౌరస్తా నుండి ర్యాలీగా బయలుదేరి మంచి నీళ్ల పండుగ సభావేదిక వరకు చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. గతంలో ట్యాంకర్లు, వీధి నల్లాల వద్ద మహిళలు కుస్తీలు పట్టాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ఖాళీ బిందెలతో రోడ్లపై ధర్నాలు చేయడం వంటివి నిత్యకృత్యంగా జరిగేవని చెప్పారు. నేడు ఖాళీ బిందెలతో ప్రజల ధర్నాలు లేవు. ఫ్లోరైడ్ నేరు రావడం లేదన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో రానున్న 50 సంవత్సరాల పాటు తాగునీటి ఇబ్బందులు లేకుండా కెసిఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. నగరంలో తాగునీటి సమస్య తలెత్తకుండా రూ.13,546 కోట్ల వ్యయంతో నూతనంగా అదనపు పైపులైన్లు, రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. గత తొమ్మిదేళ్లలో హైదరాబాద్ మహానగర తాగునీటి వ్యవస్థ కోసం సిఎం కెసిఆర్ 7163 కోట్ల నిధులను ఖర్చుచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, నోడల్ అధికారి ఆశన్న, డిఎంసి వేణుగోపాల్, డిజిఎం విష్ణువర్ధన్, డిజిఎం సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తాగునీటి సరఫరా ముఖ్యమంత్రి కెసిఆర్ ఘనతే

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, జూన్ 18 ప్రభాతవార్త : తండాలు, గూడాలకు ఇంటింటికి నాణ్యమైన తాగునీటిని అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని రాష్ట్రమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో మెట్రో వాటర్ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మంచినీళ్ల పండుగ కార్యాక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. జలమండలి ఎండీ దాన కిషోర్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్‌లు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గతంలో గ్రామాలలో తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడేవారని, పట్టణాలలో ట్యాంకర్‌లు, వీధి నల్లాల వద్ద మహిళలు కుస్తీలు పట్టాల్సిన పరిస్థితి ఉండేదని, ఖాళీ బిందేలతో రోడ్లపై ధర్నాలు చేయచడం వంటివి నిత్యకృత్యంగా జరిగేవని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో మిషన్ భగీరథ కార్యాక్రమం చేపట్టి ఇంటింటికి శుద్ది చేసిన తాగునీటి సరఫరా చేస్తున్న కారణంగా నీటికోసం ఇబ్బందులు పడాల్సి న పరిస్థితులు మారిపోయాయని వివరించారు. మహానగరంలో రూ.13వేల546 కోట్ల రూపాయలతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా నూతనంగా అదనపు పైప్‌లైన్‌లు, రిజర్వాయర్‌ల నిర్మాణం చేపట్టి, కృష్ణా, గోదావరి జలాలను తీసుకువచ్చి రోజురోజుకు విస్తరిస్తున్న నగర ప్రజలకు రానున్న 50 సంవత్సరాల పాటు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యాక్రమంలో బెవరేజేస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెలనగేష్, కార్పొరేటర్‌లు దీపిక, లక్ష్మీ, హేమలత, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్‌లు శేషుకుమారి, అత్తిలి అరుణ, లాస్యనందిత, జలమండలి సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్, ఏఈలు వెంకట్రావ్ సంధ్య, సురేష్‌లు పాల్గొన్నారు.

**ఇంకుడు గుంతను ప్రారంభించిన మంత్రి తలసాని..** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంచినీళ్ళ పండుగ సందర్భంగా మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంకుడు గుంత పునరుద్దరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ నివాసాల వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. భవిష్యత్ తరాలకు తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాకాలంలో భుగర్భ జలాలను పెంచుకోవడం కోసం యజ్ఞంగా ఇంకుడు గుంతలను కాలనీలు, బస్తీలలో కూడా విరివిగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లు పాల్గొన్నారు.

## మధుమోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

అల్వాల్, జూన్ 18 ప్రభాతవార్త: మధు మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోల్నాక అల్వాల్‌లో ఆదివారం అన్నదానం కార్య క్రమం జరిగింది. జెవిసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రయాణికులు పాలు పం చుకున్నారు. ఆకలితో ఉన్న వారి కడుపు నింపడా నికి నెలలో ఒకసారి అన్నదానం చేస్తున్నామని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. పేదలకు అండగా నిలవడే తమ విధానమని తెలి పారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున్ గౌడ్, సురేందర్ రెడ్డి, తూఫ్రాన్ లక్ష్మణ్, అనీల్ నాగి, రామ్ సింగ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బీజేపీ భరోసా యాత్ర

బేగంపేట జూన్18, ప్రభాతవార్త : ఓల్డ్‌బోయిన్ పల్లి డివిజన్ లో ఇంటింటికి బీజేపీ భరోసా యాత్ర కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బీజేపీ నాయకులు పన్నాల హరీశ్వరరెడ్డి, మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావులు మాట్లాడుతూ డివిజన్ లో పాదయాత్ర నిర్వహించిన సమయంలో ప్రజలు రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తమ దృష్టికి తీసుకు వచ్చారని అన్నారు.

## జలమండలి ఆధ్వర్యంలో మంచి నీళ్ల పండుగ



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ ఎఫెందీ, వాటర్ వర్క్స్ చార్మినార్ డివిజన్-1 సిజిఎం వినోద్ భార్గవ్ తదితరులు

చార్మినార్, జూన్ 18 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం జలమండలి ఆధ్వర్యంలో కిల వత్‌లోని ఉర్దూ మస్కాన్‌లో మంచి నీళ్ల పండుగ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ ఎఫెందీ, ఎంఐఎం కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి, సున్నం రాజ్‌మోహన్, సాహిల్ అక్బర్, వాటర్ వర్క్స్ చార్మినార్ డివిజన్ -1 సిజిఎం వినోద్ భార్గవ్, చందూలాల్ బారాదరి వాటర్ వర్క్స్ డిజిఎం మహ్మద్ హాకీం, బిఆర్ఎస్ నాయకురాలు గుంటి మంజుల రాణి, కె.సుభాష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా పాతబస్తీలో విధులు నిర్వహిస్తున్న పలువురు వాటర్ వర్క్స్ ఉద్యోగులను శాలువ కప్పి, మెమోంటోలను అందజేసి సన్మానించారు.


మున్నూర్ కాపు మహిళా సంఘం సమావేశంలో మాట్లాడుతున్న గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్వీమహేందర్‌కుమార్ పటేల్


సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఇండియన్ ఐక్యత పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల జైహింద్ తదితరులు



నందిగామలో మంచినీళ్ల పండుగలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్

## ప్రతి నీటి బోట్టు... విలువైంది

### -నీటి పొదుపు ద్వారానే మానవ మనుగడ

### -మంచినీటి పండుగలో జడ్పివైస్ చైర్మన్ గణేష్

**నందిగామ జూన్ 18,ప్రభాతవార్త :** జలమే జీవనాధారమని ,సమస్త పశుపక్షాదులు,మానవజీవకోటి మనుగడ నీటి ద్వారానే సాధ్యమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం నందిగామ మండల కేంద్రంలో జరిగిన మంచినీటి పండగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. మండల ఆర్‌డబ్ల్యూఎఇ కవితా ప్రవంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ మంచినీళ్ల పండగకు వచ్చిన మహిళలతో నందిగామ పంచాయతీ కార్యదర్శి మల్లీఖార్జున్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్,నేరేళ్ల బాల్ రెడ్డి,పాల్మకుల పెంటయ్య గౌడ్,మహిళా సంఘాల సభ్యులు,ఆశావర్కర్లు,పారిశుధ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నరహంతుకుడు దివాకర్‌ను ఉరితీయాలి

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన యువజన సంఘాలు

**నందిగామ జూన్ 18,ప్రభాతవార్త :** ఇల్లు ఖాళీ చేయించినందుకు ఇంటి యాజమానని పార్వతమ్మ (60) ఆమె మనుమరాలు భాను ప్రియా (9)ను పాశవికంగా కత్తితో గొంతు కోసి హత్యచేసిన నరహంతుకుడు,మానవ మృగం దివాకర్ సాహును బహిరంగంగా ఊరితీయాలని నందిగామ గ్రామానికి చెందిన పలు యువజన సంఘాల సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెక్కాడితే గాని డొక్కాడలేని దళితులురాలు పార్వతమ్మతో పాటు ముక్కు పచ్చలారని భాను ప్రియాను కిరాతకంగా చంపడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈలాంటి ఘటనలు పునారావృత్తం కాకుండా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని గ్రామానికి చెందిన ఎర్రగారి నరేష్ ,కోర్న నర్సింహ్మా ,తుప్పుడు నర్సింలు,కోర్న గోపాల్,జాంగారి రాములు,బి.చెందు, ఉమ్మెంతాల కృష్ణ,బోమ్మగళ్ల నర్సింహ్మా,ఎపూరి ఆశీర్వాదం ,ఎర్రగారి స్వామి ఎర్రగారి రమేష్,తదితరులు డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



సావిత్రమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ

**తలకొండపల్లి జూన్18,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ సొప్పరి శ్రీనివాస్ తల్లీ సొప్పరి సావిత్రమ్మ మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి వారి ఇంటికి వెళ్లి మృతురాలి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అదే విధంగా మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయలను అందజేశారు. జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కూడా తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలు సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య రూ.2వేలు అందజేశారు.అలాగే సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3వేల రూపాయలు శ్రీకాంత్ యాదవ్ ఒక్క వెయ్యి వార్డు సభ్యుడు పెంటయ్య గౌడ్ ఒక్క వెయ్యి రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువరు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**వెల్జాల్ గ్రామంలో :** మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన గుంత శ్రీనివాసులు అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేస్ తన ట్రస్ట్ 3వేల రూపాయలను అజీజ్ ద్వారా అందజేశారు.అదే విధంగా ఎంపిటిసిలు అంబాజీ రూ.1500లు శ్రీనివాస్ ఒక్క వెయ్యి,సుధాకర్ రెడ్డి మెకానిక్ ఒక్క వెయ్యి ,వద్దే రాజు ఒక్క వెయ్యి రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మల్లికేడి అంబాజీ,చింతకాయల లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా యాదగిరి ముదిరాజ్

**తలకొండపల్లి జూన్18,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల ముదిరాజ్ మహాసభ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముదిరాజ్ మహాసభ తాలూకా అధ్యక్షుడు పుట్ట శేఖర్ ముదిరాజ్ విచ్చేసి ఏకగ్రీవంగా ఎన్నికైన బొల్ల యాదగిరి ముదిరాజును మండల అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పద్మ నరసింహ,కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నరసింహ,తాలూకా కార్యదర్శి శ్రీనివాస్,సర్పంచ్‌లు కుమార్ చంద్రయ్య,ఉప సర్పంచ్ అనిల్, నరేష్,రవి ముదిరాజ్,సంఘం యూత్ అధ్యక్షుడు నాగరాజు ,మాజీ అధ్యక్షుడు రొయ్యల యాదయ్య,మాజీ ఎంపిటిసి వెంకటయ్య, రంగయ్య,గ్రామాల ముదిరాజ్ గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా మళ్లీ విజయ్‌కృష్ణ



అధ్యక్షుని హోదాలో సన్మానం పొందుతున్న తల్లోజు విజయ్‌కృష్ణ

**ఆమనగల్లు, జూన్18, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ విశ్వబ్రాహ్మణ వడ్రంగి సంఘం అధ్యక్షునిగా వరుసగా మూడోసారి తల్లోజు విజయ్‌కృష్ణ ఎన్నికైనారు. సంఘం పెద్దల సమక్షంలో నిర్వహించిన ఓటింగ్ విధాన పద్దతిలో ఎన్నికలు నిర్వహించగా, తల్లోజు విజయ్‌కృష్ణ అత్యధిక ఓట్లు సాధించి అధ్యక్షునిగా గెలుపొందారు. ఆదివారం కులపెద్దల సమక్షంలో విశ్వబ్రాహ్మణ వడ్రంగి సంఘం కమిటీ ఎన్నికను చేపట్టారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సీక్రెట్ బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు నిర్వహించగా ప్రస్తుత అధ్యక్షుడు తల్లోజు విజయ్‌కృష్ణ, వెంకటాచార్యులు అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. 48 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా విజయ్‌కృష్ణకు 37 వెంకటాచార్యులకు 11 ఓట్లు పోలయ్యాయి. దీంతో విజయ్‌కృష్ణ అధ్యక్షునిగా ప్రకటిస్తూ ఎన్నికల పరిశీలకులు వెల్లడించారు. ఈమేరకు అధ్యక్షునిగా గెలుపొందిన విజయ్‌కృష్ణను శాలువా, పూలమాలలతో సంఘం సభ్యులు సత్కరించారు. తల్లోజు జంగయ్య, తల్లోజు వెంకటయ్య, నయనాచారి, మాధవాచారి, రామాంజేయులు, శివకుమార్, గన్నోజు వెంకటాచార్యులు, చంద్రచారి, బ్రహ్మము, రామకృష్ణ, యాదిగిరి, వేణుచారి, బానుచారి, నర్సింహ్మా, జీవన్ ఉన్నారు.

## బిసి బంధులో మహిళలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

### జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీలత

**తాండూరు, జూన్ 18, ప్రభాతవార్త :** బిసి బంధు పథకంలో మహిళలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత అన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆమె తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు ప్రకటించిన బిసి బంధు దరఖాస్తు తేదీని పొడగించాలని, బిసి బంధులో మహిళలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ సమాజానికి సంబంధించిన అన్ని వర్గాల వారికి బిసి బంధు ను అమలు చేయాలని అన్నారు. అర్హులైన ప్రతి బిసి కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## కుల వివక్ష పాటించిన పోరండ్ల సర్పంచు దంపతులను అరెస్టు చేయాలి

### - అంబేద్కర్ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**మహేశ్వరం, జూన్ 18, (ప్రభాతవార్త) :** కుల వివక్ష పాటించిన పోరండ్ల సర్పంచి దంపతులను వెంటనే అరెస్టు చేయాలని అంబేద్కర్ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఎం మండల కారనయదర్శి అలువాల రవికుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ నాయకులు రావుగాళ్ల బాబు మాదిగ హాజరై మాట్లాడుతూ... సర్పంచ్ దంపతులను అరెస్టు చేయకపోతే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. 14వ తేదిన పోరండ్ల గ్రామంలో హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచి మత్స్య శకుంతల రెడ్డి ఆమె భర్త మహేందర్ రెడ్డిలు బయటకు వెళ్లిపోవాలని కులం పేరుతో దూషిస్తూ అవమానించటం జరిగిందన్నారు. దాతల ద్వారా చందాల సేకరించి నిర్మాణం చేశారు సర్పంచి భర్త అహంకారంతో తన సొంత డబ్బులతో నిర్మించినట్లుగా తన సొంత భూమిలో నిర్మించినట్లుగా వ్యవమరించడం కాదు హైదరాబాద్‌కు అతీ సమీపంలో ఉన్న పోరండ్ల గ్రామంలో నేర చరిత్ర కలిగిన మహేందర్‌రెడ్డి దంపతుల వల్ల ప్రజా ప్రతినిధి ఉప సర్పంచి కుల వివక్షకు గురికావడం జరిగిందన్నారు. బాధితుడైన ఉప సర్పంచి మల్లేష్‌ను పరామర్శించాల్సిన తహసీల్దార్ వెళ్లలేదు సర్పంచి దంపతులను అరెస్టు చేయకుండా బీఆర్ఎస్ నాయకులు కాపాడుతున్నారన్నారు. 24 గంటల్లో అరెస్టు చేయకపోతే పోలీస్ స్టేషన్ నందు ఆందోళన చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ సర్పంచును భర్తరఫ్ చేయాలన్నారు. చలో పోరండ్ల కార్యక్రమం నిర్వహించి దళితుల శక్తి ఎంతో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ పోతుగంటి కృష్ణ,, గ్రామ పెద్దలు మోడీ మహేందర్ మోడీ కృష్ణయ్య, మదనపురం పాండు, పి.జగన్, సొసైటీ డైరెక్టర్ మోడీ జంగయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శేఖర్, సీపీఎం నాయకులు శేఖర్, జగన్, ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ జంగయ్య, ఎర్ర నవీన్, కాంగ్రెస్ యువ నాయకుడు చేపండి ప్రవీణ్, మోడీ రమేష్, తుంట రవి, ఏబీవీపీ నాకుడు దేవేందర్, బీజేపీ నాయకుడు అయిల్ల నర్సింహ్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జలగోస కవిసభ కరపత్రాలు విడుదల



జలగోస కవిసభ కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

**షాద్‌నగర్, జూన్ 18, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని చౌదరిగూడ మండల పరిధిలో నిర్మించాల్సిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించకుండా ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వివిధ ప్రజాసంఘాలు, ప్రతిపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో ప్రజాసంఘాలు, ప్రతిపక్షాల ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ జలగోస కవిసభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ చేపడుతామని ప్రచారం చేసి నేడు ఆ ప్రాజెక్టును పూర్తిగా విస్మరించడం బాధకరమైన విషయమని అన్నారు. ఈ రిజర్వాయర్ పనులు చేపట్టే వరకు తమ పోరాటాలు ఆగవని వారు పేర్కొన్నారు. ఈనెల 22న సాయంత్రం 4 గంటలకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ జలగోస అనే ధిక్కార కవి సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి కవులు, కళాకారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా కవులు, కళాకారులు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మించకపోవడంతో ఈ ప్రాంతానికి జరుగుతున్న తాగు,సాగు నీటి అన్యాయం గురించి కవితా రూపంలోనైనా, పాట పద్యం రూపకంగానైనా వినిపించాలని వారు కోరారు. ఈ ప్రాంతం చుక్కనీరు రాకున్న ఎన్నో రంగాలలో వెనుక బడి ఉన్న అభివృద్ధి పేరు మీద ప్రభుత్వం కవి సమ్మేళనాలు చేస్తుండటం పై నిరసనగా ఈ ధిక్కార కవి సభను ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, టీపీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అర్జునప్ప, పాలమూరు అధ్యయన వేదిక రంగారెడ్డి జిల్లా కన్వీనర్ కె.రవీంద్రనాథ్, జిల్లా కోకన్వీనర్ ఎం.నర్సింలు, టీఎస్ యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శివారెడ్డి, బీఎస్పీ నాయకుడు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్‌సెట్‌లో వినీషకు స్టేట్ ఫస్ట్ ర్యాంకు

### -యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



వినీషను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

**కొడంగల్,జూన్ 18ప్రభాతవార్త** ప్రభుత్వం నిర్వహించిన ఎడ్‌సెట్ ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు సాధించిన వినీషను కొడంగల్ నియోజకవర్గ కురుమ, యాదవ సంఘం అద్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు.ఆదివారం స్దానిక ఐబిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కురుమయాదవ సంఘం నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ తద్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్,వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీసీ సంఘం తాలూకా అధ్యక్షులు మన్నె బస్వరాజ్‌యాదవ్,దిడ్డి వెంకటేష్‌యాదవ్, రామకృష్ణయాదవ్ తదితరులు పూలమాలలు,శాలువాలతో సన్మానించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు భవిష్యత్తులో ఉన్నత స్దానాల్లో ఎదుగాలని వారు ఆకాంక్షించారు.గత మే 18న ఎడ్‌సెట్ పరీక్ష రాయగా తాండూర్ పట్టణంలోని గ్రీన్‌సిటి కాలనీకి చెందిన వినీష 150 మార్కులకు గాను 117.4 మార్కులు సాధించి స్టేట్ మొదటి ర్యాంకు సాధించడం గర్వకారణమన్నారు.కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గొటికె శ్రీనివాస్,పుర్ర వెంకటయ్య యాదవ్,మన్నె నరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**శంకర్‌పల్లి, జూన్ 18 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండలంలోని కొండకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదివిన 2003 2004 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం మండలంలోని కొండకల్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా శాలువాతో సత్కరించి షీల్డులను అందించారు. అందరు 20 సంవత్సరాల తర్వాత కలవడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కారుప్రమాదంలో ఒకరు మృతి, పలువురికి గాయాలు

**పెద్దేముల్, జూన్ 18, ప్రభాతవార్త:** కారు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, పలువురికి గాయాలైన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ విద్యాచరణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..హైద్రాబాద్‌కు చెందిన పుల్ల సౌందర్య గూగుల్ కంపెనికి సంబందించినకాగ్నజెంట్ కంపెనీలో పనిచేస్తోంది. ఆదివారం తన స్నెహితులు, సహోద్యోగులతో కలిసి అంతారం వాసు పవార్‌తాండాలోని భూకైలాస్ (శివాలయం)ను దర్శించుకొని అనంతరం బీదర్ నర్సింహస్వామిని దర్శించుకునేందుకు పార్చునర్ కారు( ఏపి16 సీఓ 777)లో బయలుదేరగా మార్గమధ్యలో పెద్దేముల్ మండల ఆత్కూర్ సమీపంలోకి రాగానే కారు నడుపుతున్న కుశాల్ అజాగ్రత్తతో అతివేగంగా నడపడంతో కారు రొడ్డు పక్కన గల సిమెంట్‌పోల్‌కు ఢీ కొట్టడంతో పల్టికొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న సౌందర్య, శివానీలకు తీవ్ర గాయాలుకాగా, కుశాల్,వంశీ, అఖిల్, భానుప్రకాష్, సాయి,కార్తిక్‌లకు గాయలయ్యాయి. చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే సౌందర్య మృతి చెందింది. శివాని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్స కోసం ఆమేను హైద్రాబాద్‌కు తరలించారు. మృతురాలి సోదరుడు పుల్ల సాయిక్రిష్ణ పిర్యాదు మేరకు కుశాల్‌పై పోలీసులు కేసుమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## ముదిరాజ్ సంఘ సమావేశాన్ని విజయవంతం చేయాలి

### మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వీరప్ప

**పెద్దేముల్, జూన్ 18, ప్రభాతవార్త:** ఈ నెల 19న (నేడు) సోమవారం మద్యాహ్నం 2-00 గంటలకు పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్వహించే ముదిరాజ్ సంఘ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షులు, గాజీపూర్ సర్పంచ్ వీరప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా వీరప్ప మాట్లాడుతూ మండలంలోని 26 గ్రామాలలో ఉన్న ముదిరాజ్‌లు గ్రామం నుంచి అధ్యక్ష, కార్యదర్శులతో పాటు సుమారు 5 మందికి తగ్గకుండా సమావేశానికి రావాలని అన్నారు. ప్రతి గ్రామకమిటి ముదిరాజ్‌లు ప్రత్యేక శ్రద్ద తీసుకొని 5 గురు వచ్చెటట్లు కృషిచేయాలని అన్నారు. మండలంలో జరగబోయే బహిరంగ సభ కోసం చర్చల సమావేశంలో ప్రతిఒక్కరు పాలొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు పలు చోట్ల కరెంట్ సరఫరాలో అంతరాయం

**మొయినాబాద్, జూన్ 18 ప్రభాతవార్త:** ఈ నెల 19 సోమవారం మండలంలోని పలు గ్రామాలకు కరెంటు సరఫరాలో అంతరాయం కలుగుతుందని మొయినాబాద్ ఆపరేషన్స్ ఏఈ బానోతు ఆము ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి ఉదయం 11.30 వరకు విద్యుత్ సరఫరాను చిలుకూరు ఫీడర్ 11కెవి లైన్‌లో చెట్టు కొమ్మలు నరికివేసేందుకు వీలుగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ కారణంగా హిమయాత్‌నగర్, అజీజ్‌నగర్, యంకపల్లి, సురభి, చిలుకూరు, పద్మావతి కాలనీ, జెబిఐటి కాలేజీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

## మా భూమిలోకి మమ్మల్నే వెళ్లకుండా అడ్డుకుంటున్నారు



కొనుగోలు చేసిన భూమిలో గ్రామ మాజీ సర్పంచ్ శేరిగూడ లచ్చయ్య

**శంకర్‌పల్లి, జూన్ 18 ప్రభాతవార్త:** దళితులు కొనుగోలు చేసిన భూమిలోకి రానివ్వకుండా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపురంలో ఒక సంఘటన జరిగింది. సింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ శేరిగూడ లచ్చయ్య మూడు నెలల కిందట శంకర్‌పల్లి నివాసి కాశెట్టి పెంటయ్యకు సంబంధించిన 12 గుంటల భూమిని సర్వే నెంబర్ 385 బై ఆ మూడు నెలల కిందట రిజిస్ట్రేషన్ చేసుకుని కొనుగోలు చేశారు. కాగా కొనుగోలు చేసిన భూమిలో కబ్జాకు రాకుండా అదే గ్రామానికి చెందిన ఎర్రోళ్ల బుచ్చయ్య, శాంతికుమార్ ఆ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడి అండదండలతో తమను భూమిలోకి రాకుండా ఇబ్బందులు పాలు చేస్తున్నారని లచ్చయ్య ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. బుచ్చయ్య వద్ద ఈ భూమికి సంబంధించిన ఎలాంటి దస్తావేజులు లేవని చెప్పారు. కేవలం సింగాపురం టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అండదండలతో తమను భూమిలోకి రానివ్వడం లేదని చెప్పారు. తాను కొనుగోలు చేసిన భూమిలో కడియలు పాతి, సాగుకై ఎరువులు వేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఐదు రోజుల కిందట ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదని అన్నారు. మాజీ సర్పంచ్‌నే ఇన్ని ఇబ్బందులు పెడుతుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం అడ్డంపెట్టుకుని బడా నాయకులు సామాన్యులను ఇబ్బందల పాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ లచ్చయ్య, కుమారుడు ప్రతాప్ అధికారులను కోరారు.

## మండల కాంగ్రెస్ పార్టీ బీసీ మండల కమిటీ ఎంపిక



నూతన కమిటీకి నియామకపత్రాన్ని అందజేస్తున్న వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, జూన్ 18, (ప్రభాతవార్త) :** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లిశంకర్, తాలూకా బీసీ సెల్ కన్వీనర్ జాకారం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఫరూఖ్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బసప్ప, ఉపాధ్యక్షుడిగా మకుంధం, జగన్నాథం, సత్యం, పూజారి రాములు, ప్రధాన కార్యదర్శిగా అంజయ్య, కార్యదర్శులుగా ఆవ యాదయ్య, రవికుమార్, శివశంకర్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా చంద్రకాంత్, కోశాధికారిగా బాల్‌రాజ్, యాదయ్య సలహాదారులుగా గున్న వెంకటేష్, భూపాల్‌యాదవ్, కుమ్మరి చిన్న రాములు, సింగారం యాదయ్య, చెన్నయ్య రాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ నూతనంగా ఎన్నికైన వారిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను పూర్తిగా విస్మరించాయని ఆయన విమర్శించారు. పీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రసిడెంట్ జగదీష్ అప్ప, కొందురునగ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఐఎన్టీయూసీ రఘు, వర్కింగ్ ప్రసిడెంట్ సుదర్శన్, నాగి సాయిలు, అందేమోహన్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, ముబారక్, అశోక్ తదిత రులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్న సుకన్యభాష

**యాచారం, జూన్ 18 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వీరబొమ్మల శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం అనిరెడ్డి రామరక్షా ఆసుపత్రి ఎండి డాక్టర్ సుజన్‌రెడ్డి, మేనేజ్‌మెంట్ కొరివి ధనలక్ష్మి జగన్‌ల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి కొప్పు సుకన్య భాష మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రోగులకు పలు రకాల పరీక్షలునిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కార్తిక్, మౌనిక, సరిత, వినోద్, జీవన్, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు మురళీకృష్ణ, నల్ల నరసింహ, విషంశెట్టి సంతోష్, తడకమళ్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.



ఉచిత వైద్యశిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్ తదితరులు

## ఉచిత వైద్యశిబిరంలో 390 మంది రోగులకు వైద్యపరీక్షలు

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 18, ప్రభాతవార్త:** నారపల్లిలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 390 మందికి వైద్యసే వలు అందించినట్లు క్యాంపు నిర్వహకులు తెలిపారు. పోచారం మున్సిపల్ నారపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివా రం నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సి పల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నా నీలిమ ఆస్పత్రి ఔదార్యాన్ని కొనియాడారు. ఉచిత వైద్యశిబిరాన్ని రోగులు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. ఆస్పత్రి వారు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు ఎస్. రవీం దర్ గౌడ్, మోటుపల్లి పోచమ్మ, సుధాలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్య క్షుడు ఎం. సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు మోటుపల్లి శ్రీనివాస్, అబ్బవతి నర్సిం హ, ఎస్. శ్రీనివాస్, కె. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ధర్మసాయి సన్నిధిలో అన్నదానం



అన్నదాన నిర్వహిస్తున్న దృశ్యం

**శంషాబాద్ జూన్18,ప్రభాతవార్త :** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయంలో భక్తులకు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మామిడిపల్లి శంషాబాద్ రహదారి పక్కన ఉన్న ధర్మగిరిలో ప్రతి గురువారం ఆదివారం పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ధరణి మాత ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు శివ సాయి దత్తు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఆలయ ప్రాంగణంలోని గోశాలను కూడా నిర్వహిస్తున్నట్లు శివసాయి దత్త తెలిపారు.భక్తులు సాయిబాబా దర్శనం అనంతరం గోమాతను కూడా దర్శించుకుని వాటికి సేవ చేసుకోవాలని ఆయన సూచించారు.అన్ని దానాల్లోకి అన్నదానం ఎంతో గొప్పదని అన్నదాన కార్యక్రమానికి చేదోడుగా నిలవాలని 10మందికి భోజనం పెట్టే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ధ్యానం ద్వారా శరీరం, మనసు శుద్ధి



ధ్యానం గురించి వివరిస్తున్న దృశ్యం

**తలకొండపల్లి జూన్18,ప్రభాతవార్త :** శ్వాస మీద ధ్యాస ధ్యానాన్ని ఆచరించిన వారికి శరీరం ,మనసు,శుద్ధి జరుగుతుందని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయ రెడ్డి,ధ్యాన ప్రచారకర్త,జంగయ్య అన్నారు. ధ్యానం చేయడం వల్ల విశ్వశక్తి ప్రసారం జరిగి నాడీ మండల శుద్ధి జరగడం వల్ల ఎటువంటి వ్యాధులైనా తగ్గిపోతాయని వారు అన్నారు. ఆదివారం నాడు మండలంలోని గట్టుఇప్పలపల్లి ,మెదక్‌పల్లి, రాంపూర్ ,జంగారెడ్డిపల్లి,గ్రామాలలో ప్రజలకు ధ్యాన శిక్షణ ఇచ్చి ధ్యానం వల్ల పొందే లాభాల గురించి వివరించారు.ప్రతి మనిషి ఏదో ఒక సమస్యతో సతమతమవుతూ ఒత్తిడిలో జీవిస్తున్నారని, మానసిక ప్రశాంతత కోల్పోయిన వారికి ధ్యానం ఎంతో ఉపకరిస్తుందని వారు అన్నారు.ధ్యానం చేయడం వల్ల రెండు రకాల లాభాలు ఉంటాయని ప్రస్తుతం శరీరంలో ఉన్న వ్యాధులు తొలగడంతో పాటు భవిష్యత్తులో వ్యాధులు రాకుండా ఉండవచ్చుని వారు అన్నారు.ధ్యానం చేయడానికి ఎటువంటి నియమ నిబంధనలు లేవని శాకాహారిగా మారాలనివారు సూచించారు.మనిషి యొక్క జీవన విధానం శాకాహారి ఉండడమే అని వారు అన్నారు. మహాత్మా గాంధీ ఆచరించిన అహింసో పరయోధర్మ అన్న ఆదర్శాన్ని పాటిం చాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు బాలకృష్ణా రెడ్డి,మధుసూదన్ రెడ్డి, గుండం శైలజ, లలిత, హిత, శివరాంరెడ్డి, శివాజీ, రవీందర్, ఆదిరెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా వ్యాప్తంగ హరితదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి..కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 18, ప్రభాతవార్త**

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న హరిత దినోత్సవాన్ని గ్రామాల్లో, పట్టణాల్లో సోమవారం ఘనంగ నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటాలని, నర్సరీలను సందర్శించాలని అన్నారు. పచ్చదనాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో 19న సోమవారం హరితహారం (హరితదినోత్సవం) సందర్భంగ రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగ హరితదినోత్సవం సందర్భంగ పాఠశాలల్లో మొక్కలు నాటాలని, అదే విధంగ అన్ని శాఖల వారు హరితదినోత్సవంను పురస్కరించుకుని మొక్కలు గ్రామాల్లో ఆయా ప్రాంతాల్లో ఉన్న నర్సరీలను కూడ సందర్శించి పరిశీలించాలని, పచ్చదనాన్ని పెంచటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు.

## అంజయ్య పరిస్థితి విషమం

**షాబాద్, జూన్ 18, ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడి,ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామానికి చెందిన సబ్బరి అంజయ్య వ్యవసాయ పనులు కోసం నాగర్‌గూడ వెళ్లిన ఆయన పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామం వచ్చేందుకు బస్సు కోసం ఎదురు చూస్తు రోడ్డుపై నిల్చున్నాడు. రాంగ్ రూట్లో షాబాద్ నుండి చేవెళ్ల వైపు వస్తున్న క్రేన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయమైన అంజయ్యను శంషాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అంజయ్య పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, పాల్గొన్న ఎంపిపి మల్లేశం, జడ్పీటిసి మేఘమాలగుప్తా, సర్పంచ్ ఆంజనేయులు



మిషన్ పంపు హౌస్‌కు బయలుదేరుతున్న యంపిడిఓ తదితరులు



మూడుచింతలపల్లిలో మంచినీటి పండుగ సందర్భంగ నీటిని పొదుపుగా వాడుతామంటూ ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామ సర్పంచు జామ్ రవి, పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

# తెలంగాణ ఉత్సవాల్లో ఘనంగా మంచినీటి పండుగ

**శంషాబాద్ జూన్18,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామం లో నీళ్ల పండుగ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ అయినాల కల్పన సింహా రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన నీటి వనరులకు పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను కల్పనసింహా రెడ్డి వివరించారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలలో మంచినిటీ సమస్య శాశ్వతంగా పరిష్కారం అయిందని అన్నారు.ప్రతి ఇంటికి మిషన్ భగీరథ కోత్త కంపెనీల మంచినీళ్లు సరఫరా చేస్తున్నాడంట ప్రజలు ఆనందంగా ఉండాలని గతంలో మంచినిటీ కోసం గ్రామ గ్రామాన గొడవలు జరిగేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని అన్నారు.ఈ కార్యక్రంలో ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ ,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్,వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్,మండల పంచాయతీ అధికారి శైలజ ,సర్పంచ్ అయినాల కల్పనా సింహా రెడ్డి,ఉప సర్పంచ్ కృష్ణ గ్రామ కార్యదర్శి మాదిరెడ్డి,రాధికా రెడ్డి,పంచాయతీ సభ్యులు హేమావతి ,లక్ష్మమ్మ,సునీత,గ్రామ ప్రముఖులు విట్టల్ గౌడ్,అయినాల రామ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రమేష్,శ్రీశైలం,నరసింహ ,తదితరులు పాల్గొన్నారు.

**మిషన్ భగిరథతో గ్రామాలలో మంచినీటి కష్టాలు తీరాయి**

**పెద్దేముల్, జూన్ 18, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగిరథ పథకంతో గ్రామీణా ప్రాంత ప్రజలకు మంచినీటి కష్టాలు తీరాయని యంపిడిఓ లక్ష్మప్ప అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మంచినీళ్ల (మిషన్ భగిరథ) పండుగ సందర్బంగా పరిగి మండలం జాఫర్‌పల్లిలోని మిషన్ పంప్ హౌస్‌కు బస్సులో బయలు దేరారు. ఈ సందర్బంగా యంపిడిఓ లక్ష్మప్ప మాట్లాడుతూ తాగునీటి సమస్యతో దశాబ్దాల పాటు ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మిషన్ భగిరథతో సిఎం కేసిఆర్ శాశ్వత పరిష్కారం చూపించారని అన్నారు. మారుమూల పల్లెల్లో మహిళలకు మంచినీటి సమస్య తీరిపోయిందని అన్నారు. యంపిఓ షేక్‌సుష్మ, ఆర్‌డబ్లుఎస్ ఏఈ అఖిల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు,యంపిటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వాటర్‌మ్యాన్‌లు తదితరులు పాల్గొన్నారు.

**కొడంగల్‌లో..**

**కొడంగల్,జూన్ 18ప్రభాతవార్త** తెలంగాణా అవిర్బావ దశాబ్ది వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి.ఈనెల 2 నుంచి ప్రారంభమైన వేడుకలు ఆదివారం మిషన్ భగీరథ అద్వర్యంలో నీళ్ళ పండుగ ఘనంగా నిర్వహించారు.కొడంగల్ పట్టణ శివారులోని సిద్దనొంపు సమీపంలోని మిషన్ భగీరథ ప్రధాన సంప్‌హౌజ్ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండలాలకు చెందిన అధికారులు,ప్రజాప్రతినిధులు,విద్యార్థులు పాల్గొ న్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు అందజేశారు. కార ్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ కృష్ణన్,ఎంపీడీఓ పాండు,మిషన్ భగీరథ డీఈఈ శశాంక్,మున్సిపల్ వైస్‌చెరె ్మన్ ఉషారాజేందర్,బొంరాస్‌పేట్ ఎంపీపీ హేమిభాయి,దౌల్తాబాద్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్,బీఆర్‌ఎస్ మండల పార్టీ అద్యక్షులు దామోదర్‌రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,సర్పంచ్‌లు శంకర్‌నాయక్,టీ. అనితపకీరప్ప,గోవిందు,వెంకట్‌రెడ్డి,బీఆర్‌ఎస్ నాయకులు సిద్దిలింగప్ప తదితరులు పాల్గొన్నారు.అలాగే మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో సర్పంచ్ వెంకటలక్ష్మి,మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డిల అద్వర్యంలో గ్రామంలో నీళ్ళ పండుగను నిర్వహించారు.

**మిషన్‌భగీరథతో సురక్షితమైన తాగునీరు**

**కొత్తూర్, జూన్ 18, ప్రభాతవార్త :** తండాలు, గూడాలకు ఇంటింటికి నాణ్యమైన తాగునీటిని అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఇంచార్జీ ఎంపీపీ శోభలింగంనాయక్ తెలిపారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వలో ఏఈ కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన మంచినీళ్ల పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంచార్జి ఎంపీపీ శోభలింగంనాయక్ పాల్గొ న్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీరాములుయాదవ్, అధికారులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

**శామీర్‌పేటలో..**

**శామీర్‌పేట, జూన్ 18, ప్రభాతవార్త** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగ ఆదివారం మంచినీటి (దినోత్సవం) పండుగను పలు గ్రామాల్లో ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు గ్రామాల్లో త్రాగునీరు మిషన్‌భగీరథ కింద అందుతున్న నీటిని వినియోగంలో పొదుపుగా వాడుతామని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొని ప్రతిజ్ఞలు చేశారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో మంచినీటి దినోత్సవాన్ని నిర్వహించారు. పలు గ్రామాల్లో ప్రజలకు నీటి వినియోగంపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంచినీటి సమస్య అంటూ లేకుండ పోయిందని అన్నారు. గోదావరి జలాలు మిషన్‌భగీరథ పథకం ద్వారా ఇంటింటికి మంచినీరు అందుతుందని వివరించారు. మూడుచింతలపల్లిలో గ్రామ సర్పంచు జామ్ రవి ఆధ్వర్యంలో ర్యాలీ, ప్రతిజ్ఞ, అవగాహన, పండుగ వాతావరణంలో మంచినీటి దినోత్సవాన్ని ఘనంగ నిర్వహించారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో మంచినీటి దినోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**మిషన్ భగీరథ దేశానికి ఆదర్శమైన పథకం**

**కడ్తాల్,జూన్ 18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ విజయోత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా కడ్తాల్ మండలంలోని కానుగుబాయ్ తండాలో మిష న్ భగీరథ ట్యాంక్‌ను అధికారులతో కలిసి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ మిషన్ భగీరథ తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఓ గొప్ప కార్యక్రమమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో 43,791 కోట్ల బడ్జెట్‌తో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, ఏఈ శ్రావ్య, డైరెక్టర్ సేవ్యనాయ్, ఉపసర్పంచ్ శారద, పాం డు, వార్డు సభ్యులు శ్రీనునాయక్,లక్ష్మణ్ నాయక్, భీమన్‌నాయక్, నాయ కులు లక్పతినాయక్, పాండునాయక్, కిషన్‌నాయక్, చందర్‌నాయక్, టిక్‌లాల్ నాయక్, సక్రునాయక్,రమేష్‌నాయక్, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ ట్యాంకును పరిశీలించిన జడ్పీటీసీ



విజేతగా నిలిచిన పెద్దేముల్ టీంను అభినందిస్తున్న నాయకులు

## పిఎంఆర్ క్రికెట్ పోటిలలో విజేతగా పెద్దేముల్ టీం

**పెద్దేముల్, జూన్ 18, ప్రభాతవార్త:** తాండూరు నియోజకవర్గ స్థాయిలో పట్నం మహేందర్‌రెడ్డి క్రికెట్ టోర్నమెంటు ద్వారా నిర్వహించిన ఫైనల్ పోటిలలో పెద్దేముల్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. గత పది రోజులుగా నియోజవర్గంలోని తాండూరు, పెద్దేముల్, యాలాల్, బషీరాబాద్ మండల కేంద్రాలలో పట్నం రినిష్‌రెడ్డి అధ్వర్యంలో పిఎంఆర్ క్రికెట్ టోర్న మెంటు నిర్వహించారు. ఆయా మండలాలలో నిర్వహించిన ఫైనల్‌లో గెలిచిన క్రికెట్ టీంలను నియోజవర్గస్థాయిలో మరోమారు ఆదివారం తాండూరు పట్టణంలో నిర్వహించారు. పెద్దేముల్ క్రికెట్ టీం యాలాల్ క్రికెట్ టీంతో సెమిఫైనల్ నిర్వహించగా పెద్దేముల్ టీం నిర్ణిత ఓవర్లలో 70 పరుగులు చేయగా యాలాల్ టీం 19 పరుగులకే ఆల్ అవుట్ ఆయ్యారు.ఫైనల్‌లో పెద్దేముల్ టీం బషీరాబాద్ టీం తలపడగా నిర్ణిత ఓవర్లలో బషీరాబాద్ టీం 51 పరుగులు సాధించగా, పెద్దేముల్ టీం 4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసి నియోజకవర్గ స్థాయిలో అనూహ్య విజయం సాధించింది. మండలాలలో నిర్ణయించిన ఫైనల్ విజేతకు రూ. 50 వేలు, నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఫైనల్ విజేతకు రూ.2 లక్షలు నిర్వహించారు. మొత్తము రూ.2 లక్షల 50 వేలు పెద్దేముల్ క్రికెట్ టీం స్వంతం చేసుకొని నియోజకవర్గ స్థాయిలో విజేతగా నిలిచి జౌరా అనిపించింది. పెద్దేముల్ క్రికెట్ టీం కెప్టెన్ ప్రవీన్, వైస్‌కెప్టెన్ శ్రీరామ్, సభ్యులు నర్సింహ, అంజి, రాజు, మోహన్, భీమేష్, శంకర్, విఠొభా, ముక్తార్, సమీర్, అరున్, చిన్నా. ఉమర్, శంకర్‌లను డిఎల్‌డిఏ చైర్మెన్ పి,నారాయన్‌రెడ్డి, ఆర్ఐ రాజీరెడ్డి, మండల బిఆర్‌ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు, మంబాపూర్ యంపిటిసి వై.శ్రీనివాస్, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, రాజురెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, దత్తు, నాయకులు కుమ్మరి విఠల్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, పెద్దేముల్ బిఆర్‌ఎస్‌పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్ తదితరులు అభినందనలతో ముంచెత్తారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, పాల్గొన్న బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 18,(ప్రభాతవార్త):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబెద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో నూతనంగ ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబెద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బీఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌లు ముఖ్య అతిథులుగా హాజరైయారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీర్‌ఆర్ అంబెద్కర్ అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రజలను చైతన్యవంతులుగా ఎదిగి వారిని పాలించే వారిని ఎన్నుకునే అవకాశం కల్పించారని అన్నారు. ఓటు హాక్కు ఎంతో విలువైందని దాన్ని ప్రజల చేతుల్లో ఉంచింది అంబెద్కర్ అని అన్నారు. ఓటు హాక్కును ఎవ్వరు అమ్ముకోకుండ సరైన నాయకులను ఎన్నుకున్నప్పుడే అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు. కులమతాలకతీతంగ ప్రతి ఒక్కరు అభివృద్ధి చేందాలని వారు పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ బంగారు స్వరూపరాములు, గ్రామస్తులు, ఆయాపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రాన్ని అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్న దృశ్యం

## కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఏ బ్లాక్ అధ్యక్షులుగా ధీరావత్ రవీందర్‌నాయక్ నియామకం

**శామీర్‌పేట, జూన్ 18, ప్రభాతవార్త**

మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఏ బ్లాక్ అధ్యక్షులుగా ధీరావత్ రవీందర్‌నాయక్ (లింగాపూర్‌తండ) నియమితులయ్యారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని లింగాపూర్ తండా నుంచి మండల పార్టీ నాయకులతో కలిసి వెళ్లి నియామకపత్రాన్ని అందుకున్నారు. ఆయనను మేడ్చల్ నియోజకవర్గ ఎస్టీసెల్ అధ్యక్షులు నానావత్ సురేశ్ నియమించారు. టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా ధీరావత్ రవీందర్‌నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ ఏ బ్లాక్ అధ్యక్షులుగా ఆ నియామకపత్రాన్ని అందుకున్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలీటి కేంద్రంలో ఆయనకు నియామక పత్రాన్ని సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగ టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటానికి పార్టీ నాయకులు కృషి చేయాలన్నారు. వచ్చె ఎన్నికల్లో తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని పార్టీ నాయకులు కష్టపడి పనిచేయాలని, ప్రజల్లో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, ఉద్దెమర్రి మాజీ సర్పంచు డి.వెంకటేశ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ బండి జగన్నాథం, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు నరేశ్‌నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్, లింగాపూర్‌తండ గ్రామ ఉపసర్పంచు పర్శరామ్, లక్ష్మాపూర్ గ్రామ ఉపసర్పంచు వైద్యనాథ్, మండల కాంగ్రెస్ బిసిసెల్ ఉపాధ్యక్షులు కీసరి నర్సింలు, మండల కాంగ్రెస్ కోశాధికారి వీరేశంగుప్త, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచు పి.బాలనర్సింహ్మా, మండల సీనియర్ నాయకులు హీరాలాల్, దప్పు నర్సింహ్మా, మండల యువనాయకులు శ్రీకాంత్, లక్ష్మణ్, సుమన్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, భరత్‌సింగ్, మురళీగౌడ్, నర్సింహ్మరెడ్డి, హరగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పాతకక్షలతో పశువుల మేతకు నిప్పు

**దోమ.జూన్ 18 ప్రభాతవార్త.** పశువులు చేసేందుకు ఒక దగ్గర వరి గడ్డి వాము వేయగా నిప్పంటించిన సంఘటన మండల కేంద్రములో శనివారం నాడు రాత్రి జరిగింది.బాదితుడు నిరంజన్‌రెడ్డి తెలలిపిన వివరాల ప్రకారం దోమ గ్రామానికి చెందిన నిరంజన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి ఇద్దరు అన్నదమ్ములు తమ పశువులు చేసేందుకు 5 ఒకరముల వరి గడ్డిని ట్రాక్టర్ మిషన్‌తో కట్టలు కట్టి గడ్డివాము వేసినారు.దోమ గ్రామానికి చెందిన జాకారం క్రిష్ణయ్య భూమి కొలతలు జరుపగా నిరంజన్‌రెడ్డి పొలములోకి సూమారుగా ఎకరం భూమి వచ్చింది.దింతో ఇరువురి మద్య గొడవలు జరిగాయి.ఈ విషయం మనసులో పెట్టుకొని జాకారం క్రిష్ణయ్య తమ అయిదు ఎకరంల వరిగడ్డికి నిప్పంటిం చడముతో దోమ పోలిసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.వరి గడ్డి విలువ సుమారుగా 30 వేల వరకు ఉంటుందని నిరంజన్‌రెడ్డి తెలిపాడు.భూమి తగాదాల విషయంలో ఇరువురు దోమ పోలిసులకు పిర్యాదు చేయగా ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ విశ్వజన్ తెలిపారు.



దోమలో దగ్దమవుతున్న గడ్డివాము



చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌లో జరిగిన రోడ్డు నిరసన దీక్షలో మాట్లాడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్



నారపల్లి-కొర్రెముల రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న వజ్రేశ్‌యాదవ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు

# ప్రజాసమస్యలు తీర్చని మంత్రిని నిలదీయండి

**-రోడ్డు పనుల్లో జాప్యంపై కాంగ్రెస్ ఆందోళన**
**-దశాబ్ది ఉత్సవాలతో ప్రజాధనం దుర్వినియోగం: వజ్రేశ్**

**ఘట్‌కేసర్, జూన్ 18, ప్రభాతవార్త:** అభివృద్ధి పనులు చేయడానికి నిధులు లేవంటున్న ప్రభుత్వం లక్షల రుపాయలు వ్యయ ం చేసి దశాబ్ది ఉత్సవాలను ఏలా నిర్వహిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ప్రశ్నించారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌లో ఆదివారం జరిగిన రోడ్డు నిరసన దీక్షలో ఆయన పాల్గొని ప్రసంగించారు. చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో నారపల్లి-ఎదులాబాద్ రోడ్డు విస్తరణ పనుల్లో జరుగుతున్న ఆలస్యాన్ని నిరశిస్తూ ఆందోళనకు దిగారు. రోడ్డుపై వజ్రేశ్‌యాదవ్‌తో పాటు కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించి గుంతల రోడ్డు మీద బైఠాయించి ధర్నా చేశారు. అనంతరం నాయకులు దీక్ష శిభిరంలో కుర్చొని మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి పనితీరును ఎండగట్టారు. ప్రభుత్వానికి, మంత్రి మల్లారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మంత్రి మల్లారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ 15 కోట్ల రుపాయలతో నారపల్లి-ఎదులాబాద్ రోడ్డు అభివృద్దికి మంత్రి మల్లారెడ్డి ఆర్భాటంగా శంకుస్థాపన చేసి పనులు త్వరగా పూర్తి చేయించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలోనే గ్రామీణ రోడ్లు అభివృద్ధి చేశారని బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలో ఏలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదని, ఇంటింటికి నీరు అందడం లేదని, రోడ్ల మరమ్మత్తులకు నోచుకోక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, సొంత స్థలం ఉన్న పేదలకు రూ.5 లక్షలతో పక్కా గృహం నిర్మించి ఇస్తామని చెప్పారు. బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి పేదల నడ్డి విరిచిందని, కాంగ్రెస్ సర్కార్ రాగానే రూ.500లకే గ్యాస్ సిలండర్ ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంపిటిసిలకు నిధులు ఇవ్వకుండా వారిని అవమానపరిచిందని దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్లాది రుపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని గ్రామలకు నిధులు ఇస్తే అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, వైఎస్ ఎంపిపి కర్రె జంగమ్మ, ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు తోటకూర అజయ్‌యాదవ్, కొత్త కిషోర్‌గౌడ్, పీర్జాదీగూడ, జవహార్‌నగర్ ఎంసీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, శ్రీకాంత్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శశాంత్‌గౌడ్, జిల్లా సేవాదల్ అధ్యక్షులు షాపిరుద్దిన్, మేడ్చల్ ఏ బ్లాక్ ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మహేశ్, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, మంచాల సుధాకర్, బండ్లగూడెం వాణీనాగేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు పసులాది నర్సింగ్‌రావు, బొమ్మగోని శ్రీనివాస్‌గౌడ్, మేడ్చల్ ఏబ్లాక్ అధ్యక్షులు పోచయ్య, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావుగౌడ్, ప్రధానకార్యదర్శి మెట్టు నర్సింహ్మా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె.వినోద్‌కుమార్, మాజీ అధ్యక్షులు పులకంటి రాజశేఖర్‌రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మాధవి, కౌన్సిలర్ రాజు, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, గ్రామశాఖల అధ్యక్షులు అంజనేయులు, పరమేశ్‌యాదవ్, బైండ్ల జంగయ్య, మధు, సల్మాన్‌ఖాన్, నాయకులు మామిండ్ల ముత్యాల్‌యాదవ్, భాస్కర్, క్రాంతికుమార్, మచ్చని వెంకటేశ్‌యాదవ్, దావిద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్వేత, వినయ్, ప్రభాకర్‌గౌడ్, హరినాధంరెడ్డి, మల్లేశ్, బాలక్రిష్ణ, ఓంప్రకాష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ప్రజాప్రతినిధిని అవమానించి అనుచిత వ్యాఖ్యలు

**అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు**
**-ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు: చైర్‌పర్సన్**

**ఘట్‌కేసర్, జూన్ 18, ప్రభాతవార్త:** అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న తనపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లోని తన నివాసంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన భర్త జంగయ్యయాదవ్‌పై కౌన్సిలర్ అవజనేయులు అనుచరులు అనుచిత వ్యాఖ్యలు చేసి మున్సిపల్ కార్యాలయం ముందు దిష్టిబొమ్మను దగ్దం చేశారని పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జరిగిన పట్టణ ప్రగతి దినోత్సవంలో మంత్రి మల్లారెడ్డి రాకకు ముందు బీఆర్‌ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌని ్సలర్ అంజనేయులు వాళ్ల అనుచరులు తన భర్తపై దౌర్జనం చేసి దుర్భాషలాడుతూ దాడికి ప్రయత్నించారని పేర్కొన్నారు. రెండు సార్లు జాతీయ స్థాయిలో స్వచ్చసర్వేక్షన్ అవార్డు అందుకున్న తనను అంజనేయులు అనుచరులు మున్సిపల్ చైర్‌పర్సన్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేసి అనుచిత వ్యాఖ్యలు చేయడంపై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. అభివృద్ధి విషయంలో తనకు సహకరిస్తున్న జంగయ్యయాదవ్‌పై కక్ష్యగట్టి పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్ అంజనేయులు ప్రోద్భలంతో తన భర్తను దూషిస్తూ అబ్బాస్‌అలీ, రాజేశ్, షఖీల్, సలీమ్, కిరణ్‌లు అనుచిత వ్యాఖ్యలు చేశారని సిరాజ్ సోషల్ మీడియా పోస్టింగులు వేస్తూ తమను అవమానపరిచారని వారిపై పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంత్రి కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన తన భర్త జంగయ్యయాదవ్‌ను గొడవ జరుగకుండా నియంత్రించిన ఎస్ఐను శ్రీనివాస్‌గౌడ్ అందరి సమక్షంలో దూర్భాషలాడి బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

## ప్రజా సమస్యల పరిష్కారంకోసమే పల్లెబాట : ఎమ్మెల్యే

**పూడూరు, జూన్ 18, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారంకోసమే పల్లెబా ట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొ న్నారు. పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా ఆదివారం పూడూరు మండలం పరిధి లోని మంచన్‌పల్లి,గట్టుపల్లి,తుర్క ఎన్కెపల్లి, నిజాంపేట్ మేడిపల్లి, చింతల్‌పల్లి,పూడుగుర్తి, కంకల్,పెద్ద ఉమ్మెంతాల్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమా వేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9ఏళ్లకు ముందు తరువాత జరిగిన అభివృద్ధి పనుల గురించి బేరీజువేసుకోవాలన్నారు. రైతులకు 24 గంటల కరెంట్‌తోపాటు రైతుబంధు,రైతుభీమా పథకాలను,మిషన్ కాకతీయ.మిషన్ భగీరథల ద్వారా సాగు,తాగునీరు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు.ప్రతి గ్రామానికి తారు రోడ్లు,అంతర్గత సిసి రోడ్లను మంజూరి చేశామన్నారు.గతంలో వృద్ధులకు ఇస్తున్న 2వందల పించన్‌ను 2వేలు,వికలాంగులకు 4వేలు అందజేస్తున్నట్లు వివరించారు.గర్బిణీలకు అమ్మఒడి కెసిఆర్ కిట్,న్యూట్రిషన్ కిట్‌లు అందజేస్తున్నట్లు, దళితబంధు,బిసి కుల వృత్తులకు రూ.లక్షా ఆర్థికసాయం అందించడం జరుగుతుందని వివరించారు.ఎంపిపి మల్లేశం,జడ్పీటిసి మేఘమాల,సర్పంచులు వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి,సర్పంచులు ఆంజనేయులు, జ్యోతి రాజేందర్‌రెడ్డి,పెంటమ్మ, రాజవర్ధన్‌రెడ్డి,సంతోష. గోపాల్,శ్రీధర్‌గుప్తా, మండ ల రైతు సమన్వయ సమితీ కన్వీనర్ రాజేందర్‌రెడ్డి,ఏఎంసీ మాజీ చైర్మన్ అజారుద్దీన్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ నర్సింహ్మారెడ్డి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి,నార్మాక్స్ డైరెక్టర్ రాంరెడ్డి,బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి,నాయకులు లక్కం సత్యనారాయణ,సిహెచ్ నర్సింహ్మా,శ్రీనివాస్‌గుప్తా, ప్రభాకర్‌గుప్తా,గోవార్ధన్‌రెడ్డి, రయూస్‌ఖాన్,వినయ్‌రెడ్డి,రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భవనంపై నుంచి జారిపడి వ్యక్తి మృతి

**షాబాద్, జూన్ 18, ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తు భవనంపై నుంచి జారిపడి యువకుడు మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీస్ ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు, అంతారం గ్రామానికి చెందిన మన్మరి నవీన్ (30) గత 5 సంవత్సరాలుగా మిషన్ భగీరథలో ఒప్పంద కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అతనికి నాలుగేళ్ల క్రితం లావణ్యతో వివాహమైంది. శనివారం రాత్రి నవన్ భోనం ముగించుకుని ఇంటి మిద్దెపై పడుకున్నాడు. అర ్ధరాత్రి మధ్యలో లేచి కిందికి దిగే క్రమంలో మెట్లు ఉన్న వైపు కాకుండా మరో వైపు దిగబోయాడు. అటు వైపు రేలింగ్ లేకపోవడంతో భవనంపై నుంచి కిందపడి తీవ్రగాయాల పాలయ్యాడు. అతన్ని కుటుం బ సభ్యులు షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం నగరానికి తరలించాలని సూచిం చడంతో శంషాబాద్‌లో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తుండగా ఆదివారం తెల్లవారు జామున నవీన్ మృతి చెందాడు. నవీన్ భర్య ప్రస్తుతం గర్భవతి దీంతో సదరు కుటుంబం దు:ఖంలో మునిగిపోయింది. మృతుడు తల్లి కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కడ్తాల్,జూన్ 18 ప్రభాతవార్త :** రావిచేడ్ గ్రామంలో చిందం నర్సింహ భార్య చిందం అరుణమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రావిచేడ్ సర్పంచ్ లక్ష్మిదేవి భారతమ్మ విఠలయ్యగౌడ్, ఆమన్‌గల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితోపాటు రావిచేడ్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ జనార్ధన్‌గౌడ్, మాజీ సర్పంచ్ విఠలయ్యగౌడ్, చెనమోని పారేష, అవునిగౌని రమేష్, నర్సింహగౌడ్, నక్కపోతు రమేష్, చిందం శ్రీశైలం, బి. యాదయ్య, చిందం వెంకటేష్, చాకలి రవి, నరేష్, మల్లేష్ పాల్గొన్నారు.